www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక :331 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 18 బుధవారం, ఫిబ్రవరి 2026 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 331 | Rangareddy | Editor : Yela.Purushotham | 18 Wednesday , February 2026 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## చిన్న పత్రికలపై సర్కారు వివక్షకు నిరసనగా

# కదం తొక్కిన కలం కార్మికులు







- **సమాచార భవన్ భవన్ వద్ద జర్నలిస్టుల ఆందోళన**

**ఖమ్మం:(నగర నిజం బ్యూరో)ఫిబ్రవరి 17:** కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ కలిగిన చిన్న, మధ్య తరహా పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వకుండా, ఎంప్యానల్మెంట్ చేయకుండా వివక్ష చూపుతున్న ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ మంగళ వారం ఆయా పత్రికల జర్నలిస్టులు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ కార్యాలయం (సమాచార భవన్) ఎదుట ఆందోళన చేపట్టారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఇచ్చిన "ఛలో సమాచార భవన్" పిలుపు మేరకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన చిన్న, మధ్య తరహా పత్రికల నిర్వహకులు, పాత్రికేయులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీగా వెళ్లిన జర్నలిస్టులు దాదాపు రెండు గంటల పాటు కార్యాలయం ప్రవేశ ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత స్వరాష్ట్రంలో చిన్న, మధ్య తరహా పత్రికల అణచివేత కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సారి 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ, కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు,చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్దతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రం లోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ.. కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్‌లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐరిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్‌తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్‌కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు తన్నీరు శ్రీనివాస్, కె. పాండురంగా రావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు, హైదరాబాద్ జిల్లా నాయకులు వి. రవికుమార్, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మం, సంతోష్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, గడ్డమీది అశోక్, నాయకులు డప్పు రామస్వామి,శంకర్, శివకుమార్,సంజీవ్ కుమార్, మంజులారెడ్డి, సౌభాగ్యవతి, సుష్మిత, శివపార్వతి, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాల్వాయి జానయ్య, హరి ప్రసాద్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కుల విజయ్ కుమార్, స్వామిదాస్, నిజామాబాద్ జిల్లా నేతలు కుంచెం శ్రీనివాస్, పానుగంటి శ్రీనివాస్, యార్వ నరేష్, మహాదేవ్ ప్రసాద్ రాజు, నల్గొండ జిల్లా నాయకులు వెలుతురు యాదయ్య, జీడిమట్ల రవీందర్, నాగయ్య, పరమేష్, లింగస్వామి, ఖమ్మం జిల్లా నాయకులు అర్వపల్లి నగేష్, వెలుగోటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఐ అండ్ పీఆర్ జాయింట్ డైరెక్టర్ జగన్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పించారు.

## పేద కుటుంబానికి 'యలమందల' ఆపన్నహస్తం



- **నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, 25కిలోల బియ్యం, 2వేలు నగదు-**
- **పేదలకు యలమందల జగదీష్ సేవలు ఆదర్శప్రాయం**

**ఖమ్మం :(నగర నిజం బ్యూరో) ఫిబ్రవరి 17:** ఆపదలో ఉన్న ఓ పేద కుటుంబానికి నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, బియ్యం, ఆర్థిక సాయం అందజేసి మానమత్వాన్ని చాటుకున్న మంచి మనసున్న నాయకులు, నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్. ఖమ్మం అర్బన్ మండలం, కైకొండాయిగూడెం, 1వ డివిజన్ కు చెందిన ఆంగోత్ భద్రు అంధుడు. అతనికి ప్రమాదం జరిగి కాలు ఇంపెక్షన్ తో నడవలేని పరిస్థితిలో కుటుంబ భారంతో ఉన్నాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు. కుటుంబం గడవడమే కష్టంగా ఉంది. భద్రు కుటుంబ పరిస్థితిని గమనించిన నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మానవత్వంతో మంగళవారం ఆ కుటుంబానికి తక్షణ సహాయంగా నెలకు సరిపోయే నిత్యావసర వస్తువులు, 25కిలోల బియ్యం తో పాటు 2వేల రూపాయల నగదు ఇవ్వడం జరిగింది. పేద కుటుంబాన్ని ఆదుకున్న విషయం గ్రామమంతా చర్చిని అంశంగా మారింది. మానవ త్వం ఇంకా బ్రతికే ఉంది. మంచి మనసులు మన మధ్యనే ఉన్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కనీసం బంధువులు కూడా ఇటువంటి సహాయాన్ని అందించరని బహిరంగంగానే మాట్లాడుకుంటున్నారు. పేద కుటుంబానికి సాయం అందించిన యలమందల జగదీష్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ నగర అధ్యక్షులు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, లాంబాడీ హక్కుల పోరాట సమితి భద్రు నాయక్, నూర్ భాషా జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా, నూర్ భాషా అధికార ప్రతినిధి అన్వర్ పాషా, ఆంగోతు కిషోర్, తేజావత్ రాంకోటి, వీరస్వామి, పుల్లయ్య, శ్రీనివాస్, ఉబ్బన పల్లి రాము, తేజావత్ రమేష్, మహిళలు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల పరిసరాల్లో ప్రమాదాలు జరగకుండా చర్యలు

- **రాజేంద్రనగర్ విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్**



**మహేశ్వరం ,ఫిబ్రవరి 17 , (నగరనిజం) :** విద్యాసంస్థల పరిసరాల్లో ప్రమాదాలు జరగకుండా నివారిస్తామని రాజేంద్రనగర్ విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ శ్రీరామ్ మోహన్ పేర్కొన్నారు.ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా మహేశ్వరం మండలం నాగారం ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలకు ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ అలాగే పాఠశాల పై నుండి వెళ్లే విద్యుత్ తీగలు విద్యార్థులకు ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో, వాటిని తొలగించే ప్రక్రియను పరిశీలించారు. ట్రాన్స్ఫార్మర్ మరియు తీగలను తొలగించడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ శ్రీరామ్ మోహన్ మాట్లాడుతూ విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. విద్యాసంస్థల పరిసరాల్లో ప్రమాదకర పరిస్థితులు లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కందుకూరు డివిజన్ డీఈ గోపాలకృష్ణ, ఏడీఈ శంకర్, మహేశ్వరం ఏఈ చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.


## కేసీఆర్ జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో జరిపిన చైతన్యపురి బీఆర్ఎస్ నాయకులు





**ఎల్బీనగర్, ఫిబ్రవరి 17 (నగర నిజం):** తెలంగాణ సాధకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని చైతన్యపురి డివిజన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. డివిజన్ అధ్యక్షుడు తోట మహేష్ ఆధ్వర్యంలో బాబు కాంప్లెక్స్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో కేసీఆర్ చేసిన సేవలు ప్రజలకు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్, విశ్వప్రేమ్, లక్ష్మీ నారాయణ, అంజయ్య, సుధాకర్, సంతోష్ యాదవ్, చిన్నారి, పవన్, జలంధర్, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా బీరంగూడలో మహాశివరాత్రి ఉత్సవాలు



**నగర నిజం ఫిబ్రవరి 17** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం బీరంగూడలోని శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో మహా రుద్రాభిషేకం నిర్వహించగా, అనంతరం స్వామివారి వసంతోత్సవం కన్నుల పండువగా సాగింది. వసంతోత్సవాన్ని దర్శించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై భక్తి భావంతో పాల్గొన్నారు.అమావాస్య సందర్భంగా స్వామివారికి మహా అన్నపూజ నిర్వహించి వివిధ నైవేద్యాలు సమర్పించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలు ఆలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్త ఆధ్వర్యంలో జరిగాయి.ఉత్సవాల్లో దేవాదాయ శాఖ ధర్మకర్తల మండలి సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు, మహిళలు, భక్తులు భారీగా పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## జీవవైజ్ఞానిక రాజధానిగా హైదరాబాద్ దిగేందుకు భాగస్వాములవ్వాలి

**హైదరాబాద్, నగరనిజం:** ప్రపంచ బయోసైన్సెస్ రాజధానిగా హైదరా బాద్ ఎదిగిందని, ఇప్పు డు జీవ వై జ్ఞానిక రాజధానిగా ఎదిగేందుకు శాస్త్రవేత్తలు, ని పుణులకు ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పి లుపు నిచ్చారు. 23ఏళ్ల క్రితం బ యోఏషియా ప్రారంభమైనప్పుడు హైదరాబాదు చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ, సాఫ్ట్వేర్ నగరం అ నే గుర్తింపు మాత్రమే ఉండేదని,ఈ రోజు మాత్రం హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా ఎదిగిం ద ని గుర్తు చేశారు. హైదరాబాద్ లో బయోఏషియా సదస్సు వేదిక గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. దూరదృష్టి గల నాయకత్వం, స్పష్టమైన విధానా లు, నైపు ణ్యంతో కూడిన మానవ పసరులు, ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ల బలంతో హైదరాబాద్ గ్లోబల్ కె పబిలిటీ సెంటర్లు, పరిశో ధన, డిజై న్ రంగాల్లో ప్రపంచ కేంద్రంగా ఎదిగిందని సీఎం చె ప్పారు.గత రెండేళ్లలోనే బయో సైన్సెస్ రంగంలో 773 వేల కోట్లకు పైగా పెట్టు బడులు వచ్చాయని వెల్లడించా రు. కొద్ది వారాల క్రితం దావోస్ లో కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటిం చామ ని, జీనోమ్ వ్యాలీ విస్తరణ, వస్ఫ్య ప్రారంభం, గ్రీన్ ఫార్మా సి టీ వేగవంతం, గ్లోబల్ కెపబిలిటీ సెంట ర్లకు ఆహ్వానం వంటి చర్యలు చేప ట్టామని తెలిపారు.

మిగతాది 2లో

నగరనిజం




## మాజీ సీఎం కె.సి.ఆర్ కు బంట్వారం మాజీ వార్డ్ సభ్యుడు అశోక్ కుమార్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



**హైదరాబాద్, 17 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బి.ఆర్.ఎస్. పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కె.సి.ఆర్) గారి జన్మదినాన్ని పురస్కరించుకుని, బంట్వారం గ్రామ మాజీ వార్డ్ సభ్యుడు అశోక్ కుమార్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "తెలంగాణ ఆవిర్భావానికి ప్రాణం పెట్టి పోరాడిన మహానేత కెసిఆర్ గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారు. ఆయన చూపిన అభివృద్ధి మార్గం తెలంగాణ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తుంది" అని పేర్కొన్నారు.అశోక్ కుమార్ గారు కెసిఆర్ గారిని కలుసుకొని పూలదండ వేసి, శాలువా కప్పి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన కెసిఆర్ గారు ఆరోగ్యంగా ఉండి, మరిన్ని సంవత్సరాలు ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు."మళ్లీ రావాలి కెసిఆర్, గెలవాలి బి.ఆర్.ఎస్" అంటూ అశోక్ కుమార్ గారు ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## తూప్రాన్ మున్సిపల్ నూతన పాలకవర్గం మర్యాదపూర్వకంగా తన్నీరు హరీశ్ రావును కలిసి కృతజ్ఞతలు



**మెదక్ బ్యూరో: నగర నిజం :** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ నూతన పాలకవర్గం సోమవారం హైదరాబాద్లోని ఆయన నివాసంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ కొక్కొండ సమత కాశిరెడ్డి మరియు నూతన పాలకవర్గ సభ్యులు హరీశ్ రావును శాలువాలతో సన్మానించి, స్వీట్లు తినిపించి అభినందనలు తెలియజేశారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లకు హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. తూప్రాన్ పట్టణ అభివృద్ధికి కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు పాలకవర్గం సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు భైరం సత్యలింగం, జైపాల్ రాథోడ్, బొడ్డు రాధాకుమారి శ్రీనివాస్, అయిలేష్ యాదవ్, లక్ష్మి, చెలిమెల రాములు పాల్గొన్నారు.అలాగే బీఆర్ఎస్ నాయకులు గొర్రె వెంకట్ రెడ్డి, బాబుల్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ఉమాశంకర్, వెంకట్ గౌడ్, ప్రవీణ్, రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# మాజీ సీఎం కేసీఆర్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

- **బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కొలిపాక మల్లికార్జున్**
- **" తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్;**
- **ఆయన నాయకత్వంలో బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం!"**

**హైదరాబాద్, 17 ఫిబ్రవరి (నగర నిజం ప్రతినిధి):** తెలంగాణ ఉద్యమానికి ఆత్మ, అభివృద్ధికి ఆధారం, ప్రజల మనసులో చిరస్థాయి స్థానాన్ని సంపాదించిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) జన్మదిన సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కోలిపాక మల్లికార్జున్ ఆయనను వ్యక్తిగతంగా కలసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మల్లికార్జున్ మాట్లాడు తూ "కేసీఆర్ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక. ఆయన నాయకత్వం రాష్ట్ర చరిత్రను మార్చింది. తెలంగాణను కలగా కాక వాస్తవంగా మలచిన దూరదృష్టి నాయకుడు ఆయనే. పది సంవత్సరాల ఆయన పాలనలో తెలంగాణ అభివృద్ధి కొత్త శిఖరాలను చేరుకుంది" అని పేర్కొన్నారు. తెలంగాణ సాధన నుంచి అభివృద్ధి వరకు కేసీఆర్ అచంచల ప్రయాణంమల్లికార్జున్ వివరించారు "తెలంగాణ తెచ్చేడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదం కాలాన్ని మార్చిన నినాదం. తెలంగాణ ప్రజల హక్కుల కోసం కేసీఆర్ పోరాడి సాధించిన విజయమే ఈ రాష్ట్ర ఆవిర్భావం. ఆయన చూపిన నాయకత్వం వల్లే తెలంగాణ నేడు సుస్థిర అభివృద్ధికి దారితీసే రాష్ట్రంగా నిలిచింది" అన్నారు.



పది సంవత్సరాల్లో రూపుదిద్దుకున్న ఆధునిక తెలంగాణ' 'కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రతి రంగంలో విప్లవాత్మక మార్పు చూసింది," అని మల్లికార్జున్ గర్వంగా తెలిపారు. 9 రైతుబంధు రైతు పెట్టుబడికి ఆర్థిక భరోసా. రైతు బీమా రైతు కుటుంబానికి భద్రతా కవచం. కాలేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రైతాంగానికి జీవనాధారం .మిషన్ భగీరథ ఇంటింటికీ తాగునీరు అందించిన అద్భుత యజ్ఞం. మిషన్ కాకతీయ వాగులు, చెరువులు పునరుద్ధరించి పంటల పునరుజ్జీవనం.కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పేద కుటుంబాలకు పెళ్లి భారం తగ్గించిన మానవతా పథకాలు బిహెచ్‌కే ఇండ్లు, పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, హరితహారం, ఆరోగ్యశ్రీ విస్తరణ తెలంగాణను సమగ్ర అభివృద్ధి మార్గంలో నడిపిన శక్తివంతమైన కార్యక్రమాలు."ఈ పథకాలే కేసీఆర్ పాలనకు ప్రతీకలు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కలగలిసిన సమాజాన్ని ఆయన నిర్మించారు," అని మల్లికార్జున్ అన్నారు. ప్రజలందరికీ సంక్షేమం అందించిన నాయకుడు"కేసీఆర్ పాలనలో పేదలకు గృహాలు, విద్యార్థులకు విద్య, మహిళలకు ఆర్థిక స్థిరత్వం, వృద్ధులకు గౌరవప్రద జీవనం లభించాయి. పల్లెల్లో పచ్చదనం, పట్టణాల్లో పరిశుభ్రత, ప్రతి ఇంట్లో నీరు, కరెంట్, భద్రత ఇవన్నీ కేసీఆర్ పాలన ఫలితాలు," అని మల్లికార్జున్ విశ్లేషించారు. బిఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం"రాబోయే రోజుల్లో టీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది. ప్రజల మన్ననలు, విశ్వాసం, కృతజ్ఞత ఇవన్నీ కేసీఆర్ చుట్టూ ఒకే దిశగా నిలుస్తున్నాయి. ఆయన నాయకత్వం తెలంగాణ భవిష్యత్తుకు అవసరం," అని మల్లికార్జున్ ధీమాగా తెలిపారు.జన్మదిన శుభాకాంక్షల సందేశంజన్మదిన సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ "మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ గౌరవానికి చిహ్నం. ఆయన దీర్ఘాయుష్మంతుడై మరెన్నో సంవత్సరాలు ప్రజల సేవ కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ పేరు ఎప్పటికీ ప్రతిధ్వనిస్తుంది" అని ఆకాంక్షించారు.జన్మదిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కోలిపాక మల్లికార్జున్ "తెలంగాణ గర్వకారణం కేసీఆర్; ఆయన దూరదృష్టి నాయకత్వంలో బిఆర్ఎస్ మళ్లీ ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వస్తుంది" అని విశ్వాసం వ్యక్తం చేశారు

## తూప్రాన్ డివిజన్ చాత్తాద శ్రీవైష్ణవ సంఘం కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక







- **అధ్యక్షులుగా చోర్ణం విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా వేణుగోపాల్ ఎంపిక.**
- **ముఖ్య సలహాదారులతో కొత్త కార్యవర్గం బాధ్యతలు స్వీకారం.**


**మెదక్ బ్యూరో : నగర నిజం:** తూప్రాన్, తేదీ: తూప్రాన్ డివిజన్ చాత్తాద శ్రీవైష్ణవ సంఘం కార్యవర్గాన్ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షులుగా శ్రీ చోర్ణం విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా కంటయ పాలెం వేణుగోపాల్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా పేర్ల లక్ష్మణ్, కె నవ్యశ్రీ, సాంప్రదాయ కార్యదర్శిగా అహోబిలం శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శిగా నందగిరి రాఘవేంద్ర స్వామి, సహాయ కార్యదర్శిగా అహోబిలం సుధాకర్‌లను కార్యవర్గం నియమించింది.అలాగే సంఘ ముఖ్య సలహాదారులుగా డాక్టర్ ప్రదీప్ సింహ, అహోబిలం హరిప్రసాద్, బోయిన్పల్లి విష్ణువర్ధన్, పేర్ల మధుసూదన్, తిరునగరి రామ్ కుమార్, టి విజయ్ కుమార్, అహోబిలం ప్రవీణ్, టి శ్రీధర్ కుమార్‌లను ఏకగ్రీవంగా నియమించారు.ఈ సందర్భంగా సంఘ సభ్యులు కొత్త కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ, సంఘ అభివృద్ధి, సంప్రదాయ పరిరక్షణ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండి సేవలు అందించాలని ఆకాంక్షించారు.

## బంట్వారంలో అఖండ ఉత్సాహంతో తెలంగాణ ప్రదాత కెసిఆర్ జన్మదినోత్సవం

- **ప్రజల నినాదం "మళ్లీ రావాలి కెసిఆర్, గెలవాలి బిఆర్ఎస్"**
- **గ్రామ సర్పంచ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు దుర్గం చెరువు మల్లేశం.**



**హైదరాబాద్, ఫిబ్రవరి 17 ( నగర నిజం ప్రతినిధి ):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బి.ఆర్.ఎస్. పార్టీ అధినేత, రాష్ట్ర ప్రదాత, ఉద్యమ రథసారథి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కె.సి.ఆర్) గారి 72వ జన్మదినోత్సవ వేడుకలు బంట్వారంలో అఖండ ఉత్సాహంతో, గులాబీ జెండాలతో, నినాదాలతో ఘనంగా నిర్వహించబడ్డాయి.వేదిక మొత్తం గులాబీ పూలతో అలంకరించగా, కార్యకర్తలు, మహిళా ప్రతినిధులు, యువజన నాయకులు పెద్ద ఎత్తున హాజరై కెసిఆర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి, నినాదాలతో వేదికను ఉత్సవమయంగా మార్చేశారు."జై తెలంగాణ! మళ్లీ రావాలి కెసిఆర్! గెలవాలి బిఆర్ఎస్!" అంటూ యువత ఉత్సాహంగా నినాదాలు చేయగా, వాతావరణం గులాబీ కాంతులతో కళకళలాడింది .నాయకులు మాట్లాడుతూ "తెలంగాణ ఆవిర్భావానికి అహర్నిశలు కృషి చేసిన నాయకుడు కెసిఆర్ గారు ఈ రాష్ట్రానికి శాశ్వత గుర్తింపు తెచ్చారు. ఆయన చూపిన సంక్షేమ మార్గమే ప్రజల మనసుల్లో నిలిచిపోయింది" అని పేర్కొన్నారు.తెలంగాణకు దశాబ్దంలో బంగారు పునాదికార్యకర్తలు ఈ సందర్భంగా కెసిఆర్ గారి దశాబ్ద పాలనలో తెలంగాణ రాష్ట్రం చేసిన ఆభ్యంతరకర ప్రగతిని గుర్తు చేసుకున్నారు. రైతు బంధు రైతు భీమా: రైతుల ఆర్థిక స్థితినిలోపేతం చేసి, రైతుకు గౌరవం తెచ్చిన పథకాలు.మిషన్ భగీరథ: ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే కలను నిజం చేసిన చారిత్రాత్మక ప్రాజెక్ట్.కాళేశ్వరం ప్రాజెక్ట్: ఎడారిని ఎరువుగా మార్చిన ప్రగతిశీల నీటిపథకం .దళిత బంధు: ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించే ప్రపంచంలోనే విభిన్నమైన పథకం.డబుల్ బెడ్‌రూం ఇళ్లు: పేద కుటుంబాలకు గౌరవప్రదమైన గృహాలు అందించిన మానవతా సంకేతం.కల్యాణలక్ష్మి షాదీముబారక్: పేద కుటుంబాల్లో అమ్మాయిల వివాహాలకు మద్దతు ఇచ్చిన సదుద్దేశ పథకాలు.24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా: రైతులకు అందించిన చరిత్రాత్మక మైలురాయి.గురుకుల పాఠశాలలు, బస్తీ దవాఖానాలు, మిషన్ కాఖతీయ: విద్య, వైద్య రంగాల్లో సమగ్ర మార్పులు తీసుకువచ్చిన సంస్కరణలు.ప్రజలు మాట్లాడుతూ "తెలంగాణ అభివృద్ధి పునాదులు వేసింది కెసిఆర్ గారే. మళ్లీ ఆయననే ముఖ్యమంత్రిగా చూడాలని మా మనసులో కోరిక ఉంది. బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలి" అని అన్నారు. బంట్వారంలో కెసిఆర్ అభిమానులు, కార్యకర్తలు 'మళ్లీ రావాలి కెసిఆర్, గెలవాలి బిఆర్ఎస్' అంటూ గట్టిగా నినాదాలు చేయడంతో, వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.వేడుక చివర్లో కెసిఆర్ గారి దీర్ఘాయుష్షు, ఆరోగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు జరిపి, కార్యక్రమాన్ని ఘనంగా ముగించారు.



## అవినీతికి తావులేకుండా సుపరిపాలన కోసం పని చేయాలి

- **కలెక్టర్ రాహుల్ రాజ్**




**మెదక్ బ్యూరో:** అవినీతికి తావు లేకుండా సుపరిపాలన కోసం పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నూతన ట్రైనీ గ్రూప్ వన్ అధికారులకు పిలుపునిచ్చారు.మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నూతన ట్రైనీ గ్రూప్ వన్ అధికారులలో ఇంటరాక్ట్ అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. ట్రైనీ అధికారులు శిక్షణ అనంతరం ఉద్యోగ బాధ్యతలలో అవినీతికి తావులేకుండా సుపరిపాలన అందించాలని,పారదర్శకంగా,జవాబుదారిగా ఉద్యోగం చేసినపుడే ప్రజల్లో గుర్తింపు వస్తుందన్నారు.దేశంలో గ్రామీణ వ్యవస్త చాలా పెద్దదని ,గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజల అభివృద్దే దేశ అభివృద్ధి అన్నారు. సేవల్లో తమ చుట్టూ ఉన్న వనరులను ఉపయోగించుకోవాలన్నారు.ఉద్యోగ సేవల్లో టెక్నాలజీని కూడా ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ ముమ్మాటికి తెలంగాణ జాతిపిత






- పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- శంషాబాద్ లోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో కొనమొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు
- వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గులాబీ నేత పట్లోళ్ల కార్తీక్ రెడ్డి
- కేక్ కట్ చేసి వికలాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన కార్తీక్ రెడ్డి
- నిరుపేదలకు అన్నదానం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17 (నగరనిజం ప్రతినిధి):** మడమ తిప్పని పోరాటంతో చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ముమ్మాటికి తెలంగాణ జాతిపిత అని బీఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి తేల్చి చెప్పారు. అలుపెరుగని పోరాటంతో తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందని కార్తీక్ రెడ్డి నొక్కి చెప్పారు. మంగళవారం నాడు మాజీ ముఖ్యమంత్రి, గులాబీ దళపతి కేసీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఆ పార్టీ సీనియర్ నేత కొన మొల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కార్తీక్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ మేరకు పార్టీ నేతలు కార్యకర్తల కేరింతల మధ్యన కేక్ కట్ చేసిన కార్తీక్ రెడ్డి..... పార్టీ శ్రేణులకు కేసీఆర్ జన్మదిన సందర్భంగా అభినందనలు తెలిపారు. అనంతరం పలువురు వికలాంగులకు కార్తీక్ రెడ్డి ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లను పంపిణీ చేశారు. మరోవైపు కేసీఆర్ జన్మదిన పురస్కరించుకొని పార్టీ కార్యాలయం ఆవరణలో నిరుపేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పట్లోళ్ల కార్తీక్ రెడ్డి..... అలుపెరుగని పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ప్రాణాలకు తెగించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి ముమ్మాటికి జాతిపిత వంటి వారేనని ఆయన మరోసారి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చిన ఘనత కేసీఆర్ కు దక్కుతుందన్నారు. కేసీఆర్ ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టడం వల్లనే ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయక తప్పలేదని కార్తీక్ రెడ్డి గుర్తు చేశారు. గడిచిన రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అధోగతి పాలయిందని ఆయన విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా కేసీఆర్ ను మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని పట్లోళ్ల కార్తీక్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి బీఆర్ఎస్ పార్టీ గట్టి పోటీ ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో జరిగే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని కార్తీక్ రెడ్డి జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా కేసీఆర్ జిందాబాద్....కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి.... తెలంగాణ జాతిపిత కేసీఆర్ అంటూ పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా సీనియర్ నేతలు కొలను ప్రదీప్ రెడ్డి, కొన మొల్ల శ్రీనివాస్, బూరుకుంట సతీష్ (డిసిసిబి మాజీ డైరెక్టర్), బైరమొని దీపా మల్లేష్ ముదిరాజ్, మంచర్ల శ్రీనివాస్ (నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్), మంచర్ల మోహన్ రావు (పార్టీ శంషాబాద్ మండల అధ్యక్షుడు), దేవరంపల్లి బుచ్చిరెడ్డి, చిన్నగండు రాజేందర్, రాచమల్ల జయసింహా, చిలకమర్రి పరంధాములు, అశోక్, వీరమల్లు హనుమంతు ముదిరాజ్, మురళి గౌడ్, పవిత్ర సాగర్, విజయ్, సుదర్శన్ గౌడ్ తదితర పార్టీ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మల్లాపూర్ మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మల్లాపూర్ (మండలం) ఫిబ్రవరి 17(నగర నిజం)** జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద మల్లాపూర్ మండల బారాస అధ్యక్షుడు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర అపూర్వమని, ఆయన నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, మాజీ జెడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నాయకులు దేవ మల్లయ్య, ముద్దం శరత్, బండి లింగస్వామి, మో రపు గంగా రాజం, రంగు రామా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమ సాధకులు కెసిఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న రాయికల్ వీరాభిమాని మోసారపు రాజేష్



**రాయికల్ ఫిబ్రవరి 17 (నగర నిజం)** తెలంగాణ ఉద్యమ సాధకులు కెసిఆర్ జన్మదిన సందర్భంగా , జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రానికి చెందిన మోసారాపూ రాజేష్ ఈరోజు తన ఫోన్ స్టేటస్ లో ఎర్రవెల్లి ఫామ్ హౌస్ 2004 లో కెసిఆర్ తో దిగిన ఫోటోను మరియు గాయకుడు మాట్ల తిరుపతి పాడిన పాట ఆకలి సావులు ఆత్మబలి దానాలు తెలతెల్లవారనయో ఎండి నా బతుకులు ఎదులు చూసి గుండె సిరువయ్యే కన్నెర్ర జేసిన యోధున్ని కలుసుకోవాలని ఒకసారి కలుసుకోవాలని ఉన్నదే అనే పాటను స్మరించుకుంటూ కెసిఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజేష్ నేపథ్యం వృత్తిరీత్యా గీత కార్మికుడు , కెసిఆర్ కు వీరాభిమాని, రాజేష్ రాయికల్లో గాంధీ విగ్రహం దగ్గర జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకల్లో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తపరిచాడు.

## రాయికల్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద కెసిఆర్ జన్మదిన వేడుకలు




**రాయికల్ ఫిబ్రవరి 17(నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద రాయికల్ నూతన మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి కెసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కట్కం రవీందర్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర అపూర్వమని, ఆయన నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బారాస మండల నాయకులు మరియు కార్యకర్తలు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

## పానుగల్‌లో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కొల్లాపూర్ ఫిబ్రవరి 17 ( నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా పానుగల్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు కెసిఆర్ పుట్టినరోజు వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పానుగల్ మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు పెబ్బేటి వీర సాగర్ కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధకుడుగా కీర్తి గణించిన మహోన్నత వ్యక్తి కేసీఆర్ అని, ప్రజా రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పాలన కొనసాగిందని దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపిన మహోన్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించిన వ్యక్తి కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తిలకేశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్ర శేఖర్ నాయక్, మాజీ రైతు బంధు మండల ఆర్డినేటర్ వెంకటయ్య నాయుడు, నాయకులు రాజేష్ రెడ్డి, సుధాకర్ యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శభాష్ జీఎంఆర్..

- ఎమ్మెల్యే జీఎంఆర్ ను అభినందించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్..
- తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి



**నగర నిజం ఫిబ్రవరి 17** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని అభినందించారని ఎమ్మెల్యే జీఎంఆర్ సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జన్మదినం పురస్కరించుకుని ఎమ్మెల్యే జీఎంఆర్ ఆదేశాల మేరకు వారి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి బృందం ఎర్రవల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో కెసిఆర్ ని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాబోయే రోజులు బిఆర్ఎస్ పార్టీయేనని.. పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు శ్రీధర్ చారి పాల్గొన్నారు.

**రాయికల్ లో కెసిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి నూతన మున్సిపల్ చైర్మన్ కట్కం రవన్నకు కేక్ తినిపిస్తున్న కేసీఆర్ వీరా అభిమాని మోసరపు రాజేష్**



## శ్రీవారి సన్నిధిలో రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్


- వీఐపీ విరామ సమయంలో స్వామివారిని దర్శించుకున్న నరేందర్
- తెలుగు రాష్ట్రాల ప్రజలు చల్లగా ఉండాలని స్వామివారిని వేడుకున్న నరేందర్




**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 17 (నగరనిజం ప్రతినిధి):** రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వీఐ పీ విరామ సమయంలో స్వామివారిని దర్శించుకున్న నరేందర్ కు ఆలయ వేద పండితులు తీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందజేశారు. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని సాతంరాయి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్.... ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. అంతేకాకుండా ఇటీవల తెలంగాణ వ్యాప్తంగా జరిగిన మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధిష్టానం ఆయనను మీడియా కోఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా కూడా నియమించారు. ఈ నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటిన నేపథ్యంలో జెల్లపల్లి నరేందర్ సోమవారం నాడు తిరుమల తిరుపతి కి బయలుదేరి వెళ్లారు. రాత్రి తిరుమలలో బస చేసిన నరేందర్.... మంగళవారం ఉదయం వీఐపీ విరామ సమయంలో తన స్నేహితుడైన ప్రసాద్ వర్మతో కలిసి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ మేరకు ఆలయ పండితులు నరేందర్ కు తీర్థప్రసాదాలతో పాటు ఆశీర్వచనాలు అందజేశారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో శ్రీ వెంకటేశ్వర స్వామి కృపతో కాంగ్రెస్ పార్టీ 80 శాతానికి పైగా సీట్లను కైవసం చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. వెంకటేశ్వర స్వామి కృపతో తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలతోపాటు అన్నదాతలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని వేడుకున్నట్లు నరేందర్ పేర్కొన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు.

## రెండు “వార్డుల మధ్య విద్యుత్“ స్తంభం

- అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్థానికులు



**మహేశ్వరం, ఫిబ్రవరి 17 , (నగరనిజం)** : కేసి తండా గ్రామంలో ఒకటో వార్డు, రెండో వార్డు, మధ్య ఉన్న రహదారిపై మధ్యలోనే విద్యుత్ స్తంభం ఉండటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. రెండు వార్డుల మధ్య ఉండడం తో ఎవరికి చెప్పినా పట్టించుకోవట్లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే మహేశ్వరం మండలం కేసి తండా గ్రామంలో రెండు వార్డుల మధ్య ఉన్న రహదారిపై విద్యుత్ స్తంభం ఉండడంతో వాహనాలు సరిగ్గా వెళ్లలేక ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదాల జరుగుతున్నా యని కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా అంబులెన్స్ లేదా అత్యవసర సమయాల్లో వెళ్లేందుకు కూడా ఇబ్బందిగా మారిందని స్థానికులు వాపోతు న్నారు. ఇటీవల కొన్ని చిన్నపాటి ప్రమాదా లు కూడా చోటుచేసుకున్నా యన్నారు. ఈ విషయమై సంబంధిత విద్యుత్ శాఖ అధికా రులకు పలుమార్లు సమాచారం ఇచ్చినప్ప టికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకో లేదని కాలనీ ప్రజలు ఆరోపిస్తున్నారు. రహదారి మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తక్షణమే తొలగించి, భద్రమైన ప్రదేశానికి విద్యుత్ స్తంభాన్ని మార్చాలని కేసి తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా తగిన చర్యలు తీసుకోవాలని కేసి తండా గ్రామ వాసులు విద్యుత్ అధికారులను కోరుతున్నారు.

నగరనిజం

18 బుధవారం, ఫిబ్రవరి 2026

# మై భారత్ మేర యువభారత్ యువజన అభివృద్ధి కార్యక్రమం

- సామాజికంగా యువకులు ముందుకు రావాలి,,
- మై భారత్ మేర యువ భారత్ అనుసంధానం కావాలి,,,
- జీవన నైపుణ్యాలు కొత్త కొత్త కార్యక్రమాలు స్పోర్ట్స్ మెటీరియల్,,,,
- కేంద్ర యువజన క్రీడలు అవగాహన మంతుత్వ శాఖ,,,,,
- అందరు పాల్గొనాలి యువకులు చైతన్యం కావాలి,

**మెదక్ జిల్లా కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి,,,**




**మెదక్ బ్యూరో: నగర నిజం:** , ప్రజా దర్బార్ మెదక్ జిల్లా ప్రతినిధి రామయంపేట ఫిబ్రవరి 17 ,,,, మై బారత్ మేరా యువభారత్ సంస్థ ద్వారా జరిగే యువజన కార్యక్రమాలకు సామాజిక కార్యక్రమాలకు గ్రామ లలో అభివృద్ధి కొరకు యువజనులు ముందుకు రావాలని మెదక్ జిల్లా మై భారత్ మేరా యువభారత్ సంస్థ కోఆర్డినేటర్ రంజిత్ రెడ్డి పిలుపునిచ్చారు. రామయం పేట పట్టణంలో మంగళవారం రామాయంపేట నిజాంపేట ఉమ్మడి మండలం స్థానిక జ్యోతి స్పోర్ట్స్ అండ్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యువజన అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి యువకులే పట్టుకొమ్మలన్నారు. యువతకు నిస్వార్థమైన సేవ అందించడం ముందుంటారు. అన్నారు గ్రామాల్లో జరిగే అనేక కార్యక్రమాలు విజయవంతం కావడానికి ఆ గ్రామం యొక్క యువజనులే ముందుకు రావాలని అన్నారు. కానీ యువజన సంఘాలుగా ఏర్పడి కొన్ని సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న తర్వాత సంఘాలు ఉండకపోవడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. అందుకే ప్రతి ఒక్కరికి యువజన సంఘం రిజిస్ట్రేషన్ కాకుండా మై భారత్ యువ భారత్ సంస్థలు పేరు మరియు సంఘం సభ్యులు నమోదు చేసుకోవాలని వారికి ఈ సంస్థ ద్వారా అన్ని రకాల యువజన కార్యక్రమాలు క్రీడా కార్యక్రమాలు క్రీడా సామాగ్రి అందించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్కరు ఒక యువజన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడానికి ఒక ఫారం నింపి అందులో పేర్లు ఫోన్ నెంబర్లు నమోదు చేసి ఇవ్వాలని దాని ద్వారా మై భారత్ మేర యువ భారత్ సభ్యత్వం పొందుతారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా కార్యక్రమాల అధికారి కిరణ్ కుమార్ కూడా మాట్లాడుతూ యువజన సంఘాలు సభ్యులు మారిన సంఘాల ఎల్లప్పుడు ఉండాలంటే ఈ సంస్థతో అనుసంధానం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువజ్యోతి స్పోర్ట్స్ క్లబ్ అండ్ యూత్ కోఆర్డినేటర్ సత్యనారాయణ మాట్లాడుతూ యువజ్యోతి క్లబ్ 40 సంవత్సరాలుగా ఇప్పటివరకు కూడా వేల కార్యక్రమాల నిర్వహిస్తూ ఈ సంస్థతో అనుబంధం ఏర్పాటు చేసుకున్నది అన్నారు ప్రతి ఒక్క యువజన సంఘం కు ఈ సంస్థ ద్వారా దేశ నాయకుల పుట్టినరోజులు జిల్లా మరి మండల క్రీడా కార్యక్రమాలు అందించబడతాయి . అన్నారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ రవీందర్ స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు శశికాంత్ సిద్ధార్థ నాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా శివపార్వతుల రథోత్సవం



**రాయికల్ ఫిబ్రవరి 17 (నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట గ్రామంలోని నాగాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివపార్వతుల రథోత్సవం మంగళవారం కనుల పండవగా జరిగింది. రంగురంగుల పూలతో అలంకరించిన రథంపై ఉత్సవ మూర్తులను ప్రతిష్టించి గ్రామంలో వైభవంగా ఊరేగించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు స్వామి వార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తిశ్రద్ధలతో సాగిన ఈ వేడుకతో కొత్తపేట పురవీధులు శివనామ స్మరణతో మారుమోగాయి.

## మైనార్టీల అభ్యున్నతికి పెద్ద పీట

- రంజాన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**నగర నిజం ఫిబ్రవరి 17** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని జిఎంఆర్ యువసేన నాయకుడు షకీల్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను మంగళవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులపాటు కఠినంగా ఉపవాస దీక్షలు చేస్తూ అల్లాను ప్రార్థిస్తూ నిర్వహించే పవిత్ర మాసం రంజాన్ మాసం అన్నారు. నియోజకవర్గంలోని మైనార్టీల సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ వారి అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. సొంత నిధులతో నూతన మసీదులు, ఈద్గాలు, ఆశిర్ఖానాలు నిర్మించేందుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం గుమ్మడిదల మున్సిపాలిటీకి చెందిన అమ్రిన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన రంజాన్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మత పెద్దలు లియాకత్ అలీ, యూనుస్, అక్రమ్, షాబొద్దీన్, మునీర్, అతీక్, పృథ్వి, ఖాదర్, ఉమర్, అమేర్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

## జీవవైజ్ఞానిక రాజధానిగా హైదరాబాద్ దిగేందుకు భాగస్వాములవ్వాలి


మొదటి పేజీ తరువాయి

గత రెండేళ్లలోనే బయో సైన్సెస్ రంగంలో 773 వేల కోట్లకు పైగా పెట్టు బడులు వచ్చాయని వెల్లడించా రు. కొద్ది వారాల క్రితం దావోస్ లో కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటిం చామ ని, జీనోమ్ వ్యాలీ విస్తరణ, వస్స్య ప్రారంభం, గ్రీన్ ఫార్మా సి టీ వేగవంతం, గ్లోబల్ కెపబిలిటీ సెంట ర్లకు ఆహ్వానం వంటి చర్యలు చేప ట్టామని తెలిపారు. ఇది సాధారణ అభివృద్ధి కాలదని, దృఢమైన దృష్టి ఫలితమని స్పష్టం చేశారు. దానికి ప్రత్యక్ష సాక్ష్యమే బయోఏషి యా 2026 అని అన్నారు. బ యోఏషి యా తన పేరును దాటి బయోవరల్డ్గా మారుతోంద ని వ్యాఖ్యానిం చారు.ప్రపంచవ్యాప్తం గా 500 ప్ర ముఖ సం స్థలకు చెందిన 4 వేల మందికి పైగా ప్రతినిధులు ఈ స ద స్సుకు హాజరయ్యారని తెలిపారు. ఫార్మా, బయో సైన్సెస్, బయో టెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, ఆరో గ్య రంగాల ప్రము ఖులు, బిజినెస్ లీడర్లు ఇక్కడ ఉన్నారని చెప్పారు.హైదరాబాద్ లో జరుగుతున్న బ యోఏషియా సదస్సు వర ల్డ్ ఎక నామిక్ ఫోరం స్థాయిలో అంతర్జా తీయ గుర్తింపు పొందుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## మల్లన్న నామస్కరణతో మారుమోగిన వెంకటయపల్లి



- కన్నుల పండుగగా జరిగిన శ్రీ మల్లన్న స్వామి గొలుసు తెంపుడు కార్యక్రమం
- అన్నదానం చేసిన పరమే స్వామి కుటుంబ సభ్యులు
- దేవాలయం నిర్మాణం కోసం 50 వేల విరాళం అందచేసిన బంగారి మల్లేష్



**ఫిబ్రవరి 17,(నగరనిజం ప్రతినిధి)**మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటయపల్లి గ్రామంలో శ్రీ మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి.ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఘట్టమైన గొలుసు తెంపుడు కార్యక్రమం మంగళవారం రోజు అత్యంత వైభవంగా జరిగి ంది.ఈ సందర్భంగా మల్లన్న స్వామి భక్తులు మాట్లాడుతూ కర్ణాటకలో ఉన్న మైలారం మల్లన్న స్వామి ప్రతిరూపమే వెంకటాయపల్లిలో ఉన్న మల్లన్న స్వామి అని అన్నారు.ప్రతి సంవత్సరం మల్లన్న స్వామి బ్రహ్మోత్సవాలను కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ జాతరకు జిల్లా నలుమూలల నుండి వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.గొలుసు తెంపుడు కార్యక్రమము అనంతరం భక్తులకు పరమేష్ స్వామి కుటుంబ సభ్యులు అన్నదానం చేయడం జరిగింది.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మల్లన్న స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు.గ్రామానికి చెందిన ఎన్నారై బంగారి మల్లేష్ దేవాలయం పునర్నిర్మాణం కోసం 50 వేల విరాళం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామాంజనేయులు,ఉపసర్పంచ్ మోహన్,దేవాలయల కమిటీ చైర్మన్ నర్సింహా సాగర్,మాజీ ఎంపీపీ భారతమ్మ, మాజీ సర్పంచ్ ఆంజనేయులు,జంగం శేఖర్,గ్రామ కురుమ సంఘం అధ్యక్షుడు శివ,రాష్ట్ర,జిల్లా,మండల కురుమ సంఘం నాయకులు మరియు గ్రామ పెద్దలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## 27 సార్లు రక్తదానం అప్పంపల్లి గ్రామానికి చెందిన అనిల్ కుమార్

- వివాహ వార్షికోత్సవ సందర్భంగా రక్తదానం చేసి ఆదర్శంగా సర్పంచ్ నిలిచిన దంపతులు



**ఫిబ్రవరి 16,(నగరనిజం ప్రతినిధి)**మరికల్ మండలం అప్పంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ దంపతులు కళ్యాణి అనిల్ కుమార్ వివాహ వార్షికోత్సవ సందర్భ ంగా నారాయణపేట బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు.అనిల్ కుమార్ దంపతులు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ 27వ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు.అత్యవసర పరిస్థితులలో రక్తం అందాక చాలామంది చాలామంది ఇబ్బందులు పడుతున్నారు.కావున రక్తదానం చేయడం వల్ల సాటి మనుషుల ప్రాణాలు కాపాడడమే లక్ష్యంగా రక్తదానం చేయడం జరుగుతుందన్నారు.బ్లడ్ బ్యాంక్ నిర్వాహకు లు అనిల్ కుమార్ దంపతులను అభినందిస్తూ శాలువాతో సన్మానించారు.అదేవిధంగా గ్రామస్తులతో పాటు పలువురు వారి చేస్తున్న సేవలను అభినందించారు.

## ఇంద్రేశం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పట్టు






- చైర్మన్‌గా ప్రమీల, వైస్ చైర్మన్‌గా హరీష్ రెడ్డి బాధ్యతలు స్వీకారం

**నగర నిజం ఫిబ్రవరి 17** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పరిధిలోని ఇంద్రేశం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. మున్సిపల్ చైర్మన్‌గా కుశాంగుల ప్రమీల, వైస్ చైర్మన్‌గా పట్లోళ్ల హరీష్ రెడ్డి ఎన్నికై శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కొత్తగా బాధ్యతలు చేపట్టిన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తామని నాయకులు తెలిపారు.చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కుశాంగుల ప్రమీల మాట్లాడుతూ, మున్సిపాలిటీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానన్నారు. ప్రజల సహకారంతో ఇంద్రేశం మున్సిపాలిటిని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని తెలిపారు.వైస్ చైర్మన్ పట్లోళ్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ నాయకత్వం ఇచ్చిన బాధ్యతను నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి చైర్మన్‌తో సమన్వయంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిన్నారంఇస్నాపూర్ మున్సిపాలిటీల బీఆర్ఎస్ నేతల మర్యాదపూర్వక భేటీ



**నగర నిజం ఫిబ్రవరి 17** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ శక్తి మరింత బలపడుతోంది. జిన్నారం, ఇస్నాపూర్ మున్సిపాలిటీలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన అభ్యర్థులు ఈ రోజు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పిస్తూ బీ-ఫారమ్ అందించి, పార్టీ టికెట్ ఇవ్వడంలో కీలక పాత్ర పోషించినందుకు ఆదర్శ్ రెడ్డి కి విజేత అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు. జిన్నారం, ఇస్నాపూర్ మున్సిపాలిటీల్లో బీఆర్ఎస్ విజయానికి ఆయన నాయకత్వం, సమన్వ యం కీలకంగా నిలిచిందని అభినందిం చారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ జిన్నారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ విజయంలో తెలంగాణ ఉద్యమకా రుడు, సీనియర్ నాయకుడు జిన్నారం వెంకటేశ్ గౌడ్, అలాగే సిద్దిపేట ఇంచార్జ్ & మాజీ మార్కెట్ చైర్మన్ పాల సాయిరాం కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కూడా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి విజయం సాధించారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిన్నారం మున్సిపల్ చైర్మన్ నక్కిర్తి జనార్ధన్, ఇస్నాపూర్ మున్సిపాలిటీ చైర్మన్ మోటె శ్రీలతలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ జిన్నారం మండల అధ్యక్షుడు రాజేష్, సీనియర్ నాయకుడు జగన్నాథ్ రెడ్డి, జిన్నారంఇస్నాపూర్ మున్సిపాలిటీలకు చెందిన విజేత కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.చివరగా పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలాన్ని మరింత పెంచుతూ, ప్రజల సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని నాయకులు స్పష్టం చేశారు.

Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE